నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 26 ఏప్రిల్ 2024 12 పేజీలు

# ఐఐటి- జెఈఈ మెయిన్ 2024
## - ఫలితాలలో "అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఐఐటి- జెఈఈ మెయిన్ 2024 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. యమ్. హర్షిత్ 252 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, ఏ. వర్ధన్ రావు 444 వ ర్యాంకు, పి.మనోహర్ 466వ ర్యాంకు, జి. శ్రీహాస్ 503 వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 వ ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యా అమూల్యా 1301వ ర్యాంకు, సుభోదౌచౌదరి 1367 వ ర్యాంకు, కె.శ్రీనిధి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ. శివవరుణ్ 1719 వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 వ ర్యాంకు, పి. రాహుల్ 1751 వ ర్యాంకు, యమ్. ప్రరిణీత్ రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉ మామైత్ర 1953 వ ర్యాంకు, ఎల్, అరుణ్కుమార్ 2353 వ ర్యాంకు, సి. హెచ్. సిద్దార్థ 2444 వ ర్యాంకు,పి.రాఘువీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్ ప్రీత్ 2643 వ ర్యాంకు, జె.హర్షవర్ధన్ 2908 వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.? 1000 లోపు 05 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు మరియు 461 మంది విద్యార్థులు IIT (Adv) పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే IIT (Adv) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ (మిగతా 2లో)




# గడీల వారసులు కావాలా?....
# గరీబోళ్ల బిడ్డ కావాలా?

- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు వందల కోట్ల ఆస్తులున్నయ్
- నేను పక్కా లోకల్... వినోద్ నాన్ లోకల్...
- కాంగ్రెస్ అభ్యర్థి లోకలా? నాన్ లోకలా? ఆ పార్టీ కార్యకర్తలైనా చెప్పగలరా?
- భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించండి
- బండి నామినేషన్‌కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.. నాకు వాళ్లలాగా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు... కానీ నా ఆస్తి మీరే... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు.. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని...గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ (మిగతా 2లో)



# ఐఐటి- జెఈఈ మెయిన్ 2024

## - ఫలితాలలో "అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట

(మొదటి పేజి తరువాయి)

అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. 2023-24 విద్యా సంవత్సరములో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక IIT లలో సీట్లు సాధించగ 66 మంది విద్యార్థులు వివిధ NIT లలో సీట్లు సాధించారు. ఈ సందర్భగా అల్ఫోర్స్" విద్యాసంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేశారు.రాబోయే IIT (Adv) పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక IIT లలో సీట్లు సాధిస్తారని అన్నారు.ప్రతి సంవత్సరము IIT, NEET పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. IIT JEE ( MAIN) - 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన స్పూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గడీల వారసులు కావాలా?.... గరీబోళ్ల బిడ్డ కావాలా?

(మొదటి పేజి తరువాయి)

కావాల్నా గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని పేర్కొన్నారు. కరీంనగర్ బీజేపీ అభ్యర్థిగా గురువారం బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నేరుగా జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డిలతో కలిసి బండి సంజయ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినారు. అనంతరం ముగ్గురూ కలిసి ఒకే కాన్వాయ్ లో ఎస్సారార్ డిగ్రీ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ హైకమాండ్ నాకు టికెట్ ఇవ్వగానే... మీ అందరి ఆశీస్సులతో కరీంనగర్ బిడ్డగా నామినేషన్ దాఖలు చేసిన. మోదీని మళ్లీ ప్రధానిగా చేసే అవకాశం కోసం కరీంనగర్ లోని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు.. భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న మోదీకి మద్దతివ్వాలని కోరుతున్నా. మీరు నన్ను గెలిపిస్తే నేను మోదీకి ఓటేస్తా... కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీకి ఓటేస్తరు.. ఎవరు కావాలో తేల్చుకోండనీ అన్నారు. నేను మీ బిడ్డను. పక్కా లోకల్. మీరు పెంచి పోషించిన బిడ్డను. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్... కేసీఆర్ అనే ముఖానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బొమ్మ, బొరుసు లాంటి వాళ్లు అని అన్నారు.వినోద్ కుమార్ నాన్ లోకల్... మరి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? లోకలా? నాన్ లోకలా?... చివరకు కాంగ్రెస్ క్యాడరే ఏం చెప్పాలో అర్థం కాక కన్ఫ్యూజన్ లో ఉంది. ఎవరిని చూసి, ఏం చెప్పి ఓట్లు అడగాలో కూడా తెలియని గందరగోళంలో ఉన్నరు. వందల కోట్లు ఖర్చు పెట్టి టిక్కెట్ తెచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఏనాడైనా పార్టీ జెండాలు పట్టుకుని మీ పక్షాన పోరాడారా? జనం కోసం ఒక్క ఉద్యమమైనా చేశారా?... బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలారా... మీరు కష్టాల్లో ఉంటే మీ అభ్యర్థులు ఎన్నడైనా అండగా నిలిచి సాయం చేశారా?... కష్టాల్లో ఉండి మీరు వస్తే నేను నాకు తోచినంత సాయం చేశానా? లేదా? ... ఆత్మపరిశీలన చేసుకోండని అన్నారు. ఈ దేశానికి మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుకు తెచ్చుకోండి. మోదీని బలపర్చేందుకు నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చేతులెత్తిన నమస్కరిస్తున్నని అన్నారు.



**కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ**

బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను చూసిన తరువాత సంజయ్ ఇక ప్రచారం కూడా చేయాల్సిన అవసరం లేదు.. మీ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.. రాష్ట్రమంతా తిరిగి ఎన్నికల ప్రచారం చేయాలని కోరుతున్నానని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే.. నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవబోతున్నమని అన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్ లోని సూరత్ లోక్ సభ స్థానాన్ని బిజెపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని అన్నారు. మోదీ గారిని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారు. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి.... 400 సీట్లలో విజయాన్ని అందించండని కోరారు.

# కరీంనగర్ ఎంపీగా వినోద్ అన్నను గెలిపించుకుందాం

## - బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో ఉంది - నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు తేలిపోయింది

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కొట్లాడి నిధులు సాధించే బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో గురువారం ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళ్ళపల్లి మండలాల వారీగా నిర్వహించిన క్లస్టర్ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని పార్లమెంటు ఎన్నికల ప్రచార నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయా ంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టిన బోయినపల్లి వినోద్ కుమార్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి



సాధించిన నిధులలో విశేష పాత్ర పోషించారన్నారు. మేధావిని పార్లమెంటు కు పంపడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. విద్వేషం పేరుతో రాజకీయం చేసే వారికి ఓటు వేస్తే అభివృద్ధి స్థానంలో విధ్వ%శీ%సం జరుగుతుందన్న కేటీఆర్ ప్రజలు చైతన్యవంతులని కాంగ్రెస్, బిజెపి చేస్తున్న మిలాకత్ రాజకీయాలను గమనిస్తున్నారన్నారు. నాలుగు నెలలు గడవక ముందే కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో విరక్తి పెరిగిందని,కరెంట్ కోతలతో రైతులు అగమైతుండగా సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల గురించి అడిగితే ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతున్నాడని, రైతుల పక్షాన బాధ్యత తీసుకునే వారే లేరన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచార కోసం వచ్చే నెల 10న టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిరిసిల్ల కు వస్తున్నారని, మండలాల వారీగా పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తోపాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా జడ్జి రఘురాం

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి రఘురాం గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం సాంప్రదాయ ప్రకారం వారికి మేళతాళాలతో స్వాగతం పలికారు. వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ శ్రీ స్వామి వారి శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంభి నరసింహ మూర్తి, స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎంపీపీ

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రోజు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువా కప్పి ఎంపీపీని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ కు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**సూర్య చందుర్తి**



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ నియోజకవర్గ పార్లమెంట్ బిజెపిఅభ్యర్థి బండి సంజయ్ తమ నామినేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం రోజున చందుర్తి మండలం నుండి అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కరీంనగర్ కు తరలి వెళ్లి బిజెపి ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మార్త సత్తయ్య సిరికొండ శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు ఫోన్ చేస్తే రాకేష్ నాయకులు సిమ్రాన్ తిరుపతి మెంగని శ్రీనివాస్ మేడిశెట్టి శ్రీహరి చింతకుంట గంగాధర్ చింతకుంట సాగర్ చింతకుంట శ్రీనివాస్ సతీష్ దివ్యసాగర్ భూమేష్ తదితరులు ఉన్నారు

# కొప్పుల ఈశ్వర్ గెలుపొందాలని చెన్నకేశవ స్వామికి ముక్కులు చెల్లించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఎండపల్లి**



పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీతో గెలుపొందాలని గురువారం ఎండపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మండల లోని గోడిశెలపేట చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు మరియు ముంజంపల్లి వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం, మెతుకు స్వరూప స్వామి, గంధం లక్ష్మీనారాయణ ఎండి రియాజ్ ,పందిళ్ళ రాజేందర్ బుచ్చి లింగయ్య, మేకల రాజేశంమొగిలి పందిళ్ళ రాజిరెడ్డి కొమ్ము సంజీవ్ అరకిల్ల మహేందర్ మ్యాకల అంజయ్య హరీష్ రెడ్డి మహిపాల్ రెడ్డి పడిదం వెంకటేష్ దుర్గం కృష్ణ ఇప్పల రాజు పవయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే ప్రమాదం

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే పెన్ ప్రమాదం పొంచి ఉందని,దేశ వ్యాప్తంగా రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి పనిచేస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వెల్లడించారు. గురువారం కరీంనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇండియా కూటమిలో సీపీఐ భాగస్వామ్యం ఉన్నందున తెలంగాణ లో కాంగ్రెస్ తో సయోధ్య కుదిరి oదని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వచ్చి సీపీఐ మద్దతు కోరారని,కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సీపీఐ శ్రేణులు పనిచేస్తారని తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్,సీపీఐ పార్టీలు సంయుక్తంగా ప్రజల వద్దకు తీసుకవెళ్లి శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిందని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సీపీఐ శ్రేణులను కలుపుకొని పోతే మంచి ఫలితం ఉంటుందని కరీంనగర్ మొదటి ఎమ్మెల్యేగా డాక్టర్ సి హెచ్ వెంకట్రామారావు, ఎంపీగా బద్ధం ఎల్లారెడ్డి లు పనిచేశారని,వారి స్ఫూర్తి తో పనిచేయాలని సీపీఐ శ్రేణులకు,కాంగ్రెస్ అభ్యర్థి కి చాడ వెంకటరెడ్డి సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, గుంటి వేణు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,గడిపె మల్లేష్,ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బోయిని తిరుపతి,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య, గోడిశెల తిరుపతి గౌడ్,కంది రవీందర్ రెడ్డి, పైడిపెల్లి రాజు,మంద సుదర్శన్,బ్రామాండ్ల పెల్లి యుగేందర్,ముద్రకోల రాజయ్య, న్యాలపట్ల రాజు,చెంచల మురళి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE) లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో బుధవారం ఆరవ వార్షికోత్సవ(ఫ్రెండ్జి) వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్. మల్లేష్(వైస్ ఛాన్సలర్ శాతవాహన యూనివర్సిటీ) మాట్లాడుతూ విద్యార్థులు చక్కనైన ప్రదర్శనలతో అలరించారు.అమ్మాయిలు పిరమిడ్లు చేయడం, %చీజజ% విద్యార్థులు ఆహ్వానం ఆకర్షించింది. విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుం డాలని వాఖ్యానించారు.తదుపరి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువుపై ఇష్టంతో ఉన్నత శిఖరాలు చేరాలని సూచించారు, మొబైల్ ఫోన్ వల్ల కలిగే అనర్ధాలు దృష్టిలో ఉంచుకొని మెలగాలని వాక్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఏ. భార్గవ్, వి.నిరంజన్, టి.వసంత గారు, అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, వైస్ ప్రిన్సిపల్ మధు, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బిజెపికి ఓటు వేస్తే మోరిలో వేసినట్టే

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య, చొప్పదండి**

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13, 5 వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య , కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి,బిఆర్ఎస్ నాయకులు జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్ రావు కు సంపూర్ణ మద్దతు తెలిపిన సీపీఐ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలిచాల రాజేందర్ రావు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లు గురువారం కరీంనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ కు వచ్చి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిని, కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ కన్వీనర్ మర్రి వెంకటస్వామి, కమిటీ సభ్యులు గుంటి వేణు, గడిపే మల్లేష్,ఆదరి శ్రీనివాస్ లతోపాటు వివిధ మండలాల సీపీఐ కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో కాంగ్రెస్ తో పాటు సీపీఐ భాగస్వాము ఉన్నందున సీపీఐ రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం సీపీఐ శ్రేణులు పనిచేస్తారని,కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజేందర్ రావు కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఆయన గెలుపు కోసం సీపీఐ, కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, గుంటి వేణు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,గడిపె మల్లేష్,ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు అంజనీ కుమార్,జక్కని ఉమాపతి,బతిని చంద్రయ్య,మల్లిఖార్జున శైలజ,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య,గొడిశెల తిరుపతి గౌడ్,పైడిపెల్లి రాజు,మంద సుదర్శన్,కంది రవీందర్ రెడ్డి,బ్రామాండ్ల పెల్లి యుగేందర్,ముద్రకోల రాజయ్య, న్యాలపట్ల రాజు,చెంచల మురళి,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఇంచార్జీ సబ్ రిజిస్టర్‌గా సదాశివ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఇంచార్జీ సబ్ రిజిస్టర్ గా సదాశివ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హుజురా బాద్ సబ్ రిజిస్టర్ గా ఉన్న మక్సుద్ అలీ లీవ్ పెట్టడంతో ఆయన స్థానంలో జిల్లా సబ్ రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ సిరిసిల్లలో పనిచేసే సదాశివను ఇంచార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు.



## కరీంనగర్ కు తరలి వెళ్ళిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ వేయనున్న సందర్భంగా హుజురాబాద్ పట్టణం నుండి బిజెపి నాయకులు మోటార్ సైకిళ్లపై తరలి వెళ్లారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని అన్నారు. ప్రజలంతా మూడోసారి దేశ ప్రధానిగా మోడీనే కావాలని కోరుకుంటున్నారని, బండి సంజయ్ కరీంనగర్ లో గెలుపు సునాయసమని అన్నారు. నియోజకవర్గంలో సంజయ్ గెలుపు కోసం కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగిశెట్టి రాజు, రావుల వేణు, బి. సారయ్య, తూర్పాటి రాజు, పోతుల సంజీవ్, ఒడ్నాల విజయ్ కుమార్, జంపాల సారంగం, అంకతి వాసు, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బండి నామినేషన్ కార్యక్రమం కోసం భారీ ర్యాలీ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీచేస్తున్న బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా గురువారం మండలం నుండి సుమారు 150 బైక్ లతో కరీంనగర్ కు ర్యాలీగా బయలుదేరినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జి లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ర్యాలీ లో పాల్గొని నామినేషన్ ఘట్టాన్ని విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికీ మండల అధ్యక్షులు ధన్యవాదములు తెలిపారు.



## తెలంగాణ వాదం నిలబడాలంటే వినోద్ ను గెలిపించాలి

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ గళం పార్లమెంట్ లో వినబడాలన్నా, తెలంగాణ వాదం నిలబడాలన్నా ఎంపి గా బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని బిఆరెస్ నాయకులు, ఇంచార్జి డాక్టర్ అమిత్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని 1వ,2వ, 3వ, 4వ, 5వ, 10వ, 11వ, 12వ, 13వ వార్డ్ లల్లో గురువారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ బిఆరెస్ అభ్యర్ధి గా నిలబడిన బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి బారీ మెజారిటీ తో గెలిపించి తెలంగాణా వాదాన్ని నిలబెట్టాలని ఓటర్లను అభ్యర్ధించారు. అలాగే బిఆరెస్ గతంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికి వివరించాలని పార్టీ శ్రేణులకు కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డ్ ల కౌన్సిలర్ లు,ఇన్చార్జి డాక్టర్ అమిత్, భూపతి రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.వి. జెసి కళాశాల విద్యార్థులు విజయదుంధుభి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థుల ఈ గురువారం విడుదల అయిన జె.ఇ.ఇ మెయిన్స్ పలితాలలో ఎస్.వి. జె సి కళాశాల విద్యార్థులు బి.రాహుల్ 91.6,జి.సాథ్విక్ 90.8,షేక్ షాహిద్ 79.4, ఇ. రమ 74.1, బి.అబిలాష్ 72.2 పర్సెంటైల్తో విజయకేతనం ఎగురవేశారు. ఇందులో బాగంగా.కళాశాల యాజమాన్యం "చైర్మన్ మహిపాల్ రెడ్డి, అతిధులుగా విచ్చేసిన ఆస్ట్రేలియన్ ప్రొఫెసర్ విక్టర్ లారెన్స్ గ్రైఫ్ని, హైకోర్టు లాయర్ కావేటి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు వారి తల్లితండ్రులను శాలువా మెమొంటోలథో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరిక్రిష్ణ, వ%శీ%గళ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొని గత పదిహేను సంవత్సరాలుగా మా ఎస్. వి. జెసి విద్యార్థులు ఇంటర్, జె. ఇ.ఇ. మెయిన్స్ లో మ%శీ%చి ర్యాంకులు సాధిస్తున్నారని వారి అభివృద్ది మా ప్రధానలక్ష్యం అని విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## హుజురాబాద్ లో మలేరియా అవగాహన ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గురువారం వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి నివారణ గురించి వివరించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్రబలడానికి కారణాలు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని అన్నారు. వ్యాధి నివారణ వైద్యుల సలహా మేరకు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, సాజిద్, పలువురు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్.

**- వంద రోజుల్లోనే కాంగ్రెస్ పై వ్యతిరేకత.- బారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, వరి మొక్కజొన్న పంటలకు రూ 500 బోనస్ ఇస్తామంటూ బోగస్ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై ప్రజల్లో వంద రోజుల్లోనే తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని పెద్దపల్లి పార్లమెంట్ బారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు ఆరోపించారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన రోడ్ షోలో వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రైతుబంధు, రైతు బీమా, రెండు లక్షల రుణమాఫీ తదితర ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఆటకెక్కించారన్నారు. ఆసరా పింఛన్లు పెంచుతామని మహిళలకు బ్యాంకు ఖాతాలో ప్రతినెల 2500 జమ చేస్తామని నిరుద్యోగ భృతి, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం సైతం ఇస్తామంటూ చెప్పి అన్ని వర్గాల ప్రజలను నిలువున ముంచారని విమర్శించారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు కొనుగోలు చేశామని నేడు ప్రభుత్వంపై నమ్మకం లోపించి రైతులు కల్లాల వద్ద ధాన్యాన్ని అమ్ముకుంటూ నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్



నాయకులు గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వస్తే నాలుగు నెలల్లో మోసగించిన తీరును ఎండగట్టాలని సూచించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీద బడుగు బలహీన వర్గాల కోసం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రారంభించలేదన్నారు. అదేవిధంగా జిఎస్టి, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు పెంచి పేదలపై భారం మోపిందన్నారు. పదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు ఇంటింటికి దేవుళ్ళ చిత్రపటాలు పంచుతూ ఓట్లు దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. తాను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వాడినని మీ బిడ్డను నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో తెలంగాణ సమస్యలను లేవనెత్తుతానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న రిపేరు వస్తే అందులోని నీటిని కిందికి తరలించి రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా నష్టపరిచారన్నారు. ఐదు లక్షల అప్పులు చూపించిన కాంగ్రెస్ నాయకులు 5 వందల లక్షల ఆస్తులను సృష్టించిన విజయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. 23 భారీ ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రమంతా సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందన్నారు. ప్రజలు నమ్మి మార్పు కోరుకున్నారు తప్ప కాంగ్రెస్ నాయకులపై నమ్మకముతో కాదని, ప్రస్తుతం మళ్లీ కెసిఆర్ వైపే జనం చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కారు గుర్తు గెలవడం ఖాయమన్నారు. మళ్లీ పంద్రాగస్టు కు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇస్తూ ఓట్లు దండుకోవడానికి చేస్తున్న బోగస్ హామీలను పట్టించుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్. నాయకులు గొడుగు రాజ కొమురయ్య, గజ వెల్లి పురుషోత్తం, కొట్టే రవీందర్, నిదాన పురం దేవయ్య, కొట్టే సమ్మయ్య, వెంకట్ రెడ్డి, కదురు సతీష్ , ఆకుల స్వామి వివేక్ పటేల్, రానవేన మానస, మాదాసి చందు, నూనె టి కుమార్, సువర్ణ బిట్టు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పై జిల్లా ఈఈ కి డిప్యూటీ ఈఈ కి ఫిర్యాదు

**- ఏఈ అవినీతి అక్రమాలు అన్యాయాలపై విచారణ జరపాలి.. బొల్లంపల్లి సంతోష్ గౌడ్**

**సూర్య ముత్తారం**



ముత్తారం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి అవినీతి అక్రమాలను ప్రశ్నించి నందుకు కుట్రపూరితంగా ముప్పై ఐదు వేల రూపాయల విలువగల ఇంకుడు గుంట పైన, ప్రభుత్వ బోరు ముందు పశువుల తొట్టి నిర్మించ డానికి ఏపీవో భూమి చూపించగా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ప్రభుత్వ బోర్ ను డిస్మెంటల్ చేయడమే కాకుండా ఇంకుడు గుంట పైన ఏఈ దగ్గరుండి మిషన్ భగీరథ పనులు చేసి నాకు ఆర్థికంగా నష్టం చేకూర్చుతున్నాడు. నాకు, నా సోదరులకు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ గత మూడు సంవత్సరాల నుంచి అడిగిన ఇవ్వకపోవడం కాకుండా, వాట్సాప్ లలో బూతు వీడియోలు పంపుతూ చూసిన వెంటనే ఎవిరీవన్ డిలీట్ చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అంతేకాకుండా జనావాసాలకు దూరంగా ప్రజలకు ఉపయోగపడని చోట, ప్రైవేట్ బోర్లకు ఎంబి రికార్డ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడని ప్రశ్నించి నందుకు పై వాటినీ దృష్టిలో ఉంచుకొని నాపై కక్ష సాధింపు చేస్తున్నాడు. నేను నా చరవాని ద్వారా సంప్రదించిన సమాధానం ఇవ్వ కుండా, మెసేజ్లు చేసిన సమాధానం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రెండు వర్కులకు నాకు తీర్మానం ఉన్నప్పటికీ వేరే వ్యక్తికి కాంగ్రెస్ కార్యకర్త చేసుకుంటాడు ఇవ్వ లేకుంటే నీకు ఎంబి రికార్డ్ చేయనని బెదిరించినాడు, కుట్రతో మోసంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అనుకూలంగా వ్యవహరించిన ఏఈ పై విచారణ చేసి శాఖపరమైన, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బొల్లంపల్లి సంతోష్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. ప్రభుత్వ ఆదేశానుసారము 15 మంది మహిళా గ్రూపు తల్లులతో హెచ్ఎం కన్వీనర్ గా వివో అధ్యక్షురాలు చైర్ పర్సన్ గా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఇటీవల ఏర్పాటు చేశారు. తదనంతరం పాఠశాలలో బాలబాలికల మరుగుదొడ్లు మూత్రశాల మరమ్మతులకు రూపాయలు 90 వేలు, పిల్లల తాగు నీటి వసతి కోసం ఒక లక్ష రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయగా తొలి విడతగా ప్రారంభించేందుకుగాను రూ 20 వేలు పాఠశాల ఖాతాలో జమ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. కాగా ఏపీఎం కనుకయ్య తన సిబ్బందితో కలిసి గురువారం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఓరుగంటి శ్రీజ ఐకెపి సిబ్బంది శారద వాణి తదితరులు పాల్గొన్నారు.

## విరిసిన నిరుపేద విద్యా కుసుమం.

**- ఎంపీసీలో 987 మార్కులు. - రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించిన మేడి హాసిని.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పట్టుదలతో చదివి ప్రతిభ చాటి లక్ష సాధన తో శ్రమించి నిత్యం అధ్యాపకుల సూచనల మేరకు పాఠాలు వల్లె వేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగి ఎంపీసీలో 987 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించి మేడి హాసిని అందరి అభినందనలు పొందుతు న్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగా రం గ్రామానికి చెందిన తల్లి మేడి రజిత అంగన్వాడి ఆయా కాగా, తండ్రి మేడి అశోక్ గౌడ్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ హాసిని ని చదివిస్తున్నారు. తాటిపల్లి గురుకుల కళాశాలలో విద్యనభ్యసిస్తున్న హాసిని బుధవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో 987/ 1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐదవ ర్యాంకు తో సత్తా చాటింది. ఈ సందర్భంగా హాసిని మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా స్థిరపడాలని ఉందన్నారు. హాసిని తల్లిదండ్రులు తన పిల్లలను ఉన్నత చదువులు చదివించి వృద్ధిలోకి తేవాలని భావించి ఇద్దరు పిల్లలను చదివిస్తున్నారు. హాసినికి చిన్నప్పటి నుంచే చదువు అంటే ఎంతో ఇష్టం ఎప్పుడైనా రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న హాసిని ఎట్టకేలకు ర్యాంకు సాధించి గ్రామస్తుల, ఉపాధ్యాయుల ,తల్లిదండ్రుల అభినందనలు పొందుతున్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ లో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు స్థానిక మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ గురువారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉదయమే పనులకు వెళ్లి సకాలంలో పూర్తి చేసుకుని ఇల్లు చేరాలని సూచించారు. పనుల వద్ద కూలీలకు కావలసిన వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట నాయకులు జంగా రమణారెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.



## ఘనంగా పల్లవి మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని నిమ్మనపల్లి లోని పల్లవి మోడల్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమనరావు విచ్చేశారు. స్కూల్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య , వ్యాపారవేత్త ఓం ప్రకాష్ జాకోటియా తో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వల చేసి పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురి ని అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతు పల్లవి పాఠశాల ఏర్పాటు చేసి పెద్దపల్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృంధాన్ని అభినందించారు. అలాగే ఎవరైనా విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండి ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఉంటే గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులను చదువుకే పరిమితం కాకుండా క్రీడాకారులుగా తయారు చేయాలని క్రీడా రంగంలో చురుగ్గా ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు . విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ శ్రీదేవి, వాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన అక్కపాక లక్ష్మికి సంతాపం ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి , భర్త లింగయ్య మంగళవారం రోజు ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బతో మృతి చెందగా, ఆమె మరణం పట్ల తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రగాఢ సంతాపం తెలియజేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తో మాట్లాడి ప్రభుత్వం తరపున వెంటనే నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గురుకుల ప్రిన్సిపల్ సస్పెన్షన్ పట్ల ఎబివిపి హర్షం

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇటీవల ఫుడ్ పాయిజన్ తో 24 మంది విద్యార్థులు అస్వస్థత గురైన విషయాన్ని ఏబీవీపీ నాయకుడు రాచూరి ప్రవీణ్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మెమోరాండం అందించాడు. కలెక్టర్ స్పందించి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడం పట్ల ఎబివిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యల పట్ల వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు ఎబివిపి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ఎమ్మెల్సీ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి - గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు**

**సూర్య, కోరుట్ల రూరల్**

అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఎమ్మెల్సీ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని అందుకు అనుగుణంగా బూతు కమిటీలను వేసుకోవాలని, ప్రతి బూత్ కు నలుగురు ఇంచార్జ్ లు ఉండాలి. బూతు స్థాయి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని ప్రజలకు



చేరవేయాలన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించాలని, గతంలో బీడీ కార్మికు లకు పీఎఫ్ కట్ ఆఫ్ తో సంబంధం పెట్టి పెన్షన్లు ఇచ్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తామన్నారు బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ వెళ్ళే కార్మికుల సమస్యలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని గల్ఫ్ లో మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి నియోజక వర్గంలో 3500ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, సుజిత్ రావు, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల లింగారెడ్డి, జే.ఎన్.వెంకట్, చెన్నామనేని శ్రీనువస్ రావు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు తోట గంగాధర్, గడ్డం వెంకటేష్ గౌడ్, సంజీవ్ రెడ్డి, సాయిరెడ్డి, లింబద్రి పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై పోలీసుల నిఘా

**-రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలుకే - రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంచడంతోపాటు అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్' ను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్ తో పాటు ఇతరత్రా సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్ చేయడమే కాకుండా ఒక మతాన్ని, ఆ మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకొని పోస్టులు పెట్టడం ద్వారా శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. ఒక వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో అబద్దాలను,



పుకార్లను ప్రచారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారికి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు విధించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా.. కాదా.. అని ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులపై నిరంతరం నిఘా ఉంటుందని, మత ఘర్షణలు చెలరేగి శాంతిభద్రతలకు సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని మరోసారి చెప్పారు. సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ, లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుందని, ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్న వారిని వదిలిపెట్టి లేదని పోలీసు కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం–2000 ప్రకారం చర్యలు తప్పవని మరో మారు ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇన్స్పెక్టర్ ముత్తి లింగయ్య , ఎస్ఐ రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను దోచుకుంటున్న ప్యాక్స్, డిసిఎంఎస్ లు.

**- రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు. బామండ్ల రవీందర్.**

**సూర్య. ఇల్లంతకుంట**



రైతులను వరి దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్యాక్స్, డి సి ఎం ఎస్ లు కలిసి దోచుకుంటున్నాయని రాష్ట్ర రైతు కూలి సంఘం కమిటీ సభ్యులు బామండ్ల రవీందర్ ఆరోపించారు. గురువారం మండలంలోని గాలిపల్లి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి వరి దాన్యం సంచులను తూకం వేసిన తీరును పరిశీలించారు. రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామాలి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, తూకం లో కోతలు లేకుండా,తూకం వేసి మిల్లులకు తరలించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులను జమచేయాలని కోరారు. గత బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాల్లో రైతులను దోచుకోవడం లో దొందు దొందే అని అన్నారు.40 కిలోల సంచికోకంటికి 42 కిలోల చొప్పున తూకం వేస్తూ ఒక క్వింటాలు కు 5కిలోల పైగ వేస్తూ దోపిడీ చేస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు వివరించారు.దాన్యం కటింగ్ లేకుండా చూడాలని,తూకం వేసిన వెంటనే ట్రక్ సీట్ ఇవ్వడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. హామాలి ఖర్చు క్వింటాలు కు రైతులే రూ.50 భరిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాశం అంజనేయులు, రైతులు బద్దం రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేత కార్మికుల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

**-బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేత కార్మికుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ ఆరోపించారు. గురువారం తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ లో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డ అహంకారపు మల్లేశం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారిని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు.సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలకు కారణం ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డేనని ఆరోపించిన ఆయన,పద్మశాలిల తరపున సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసు స్టేషన్ లో కంప్లేట్ ఇవ్వడానికైనా వెనకాడబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బొల్లి రామ్మోహన్,నేత కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం మృతుడు అంకారపు మల్లేష్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకొవాలని, అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి భరోసా కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిరిసిల్లలో ఇద్దరు నేత కార్మికుల బలన్మరణం

**- ఉపాధి లేక ఉరి వేసుకుని ఆత్మహత్య**

**సూర్య రాజన్న సిరిసిల్ల**





ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన ఇద్దరు నేత కార్మి కులు ఉరి వేసుకునే ఆత్మ హత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసు కుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన అంకారపు మల్లేశం అనే నేత కార్మికుడు గత కొంతకాలంగా ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభం ఏర్పడడంతో చేయడానికి పని లేకపోవడంతో పాటు చేసిన అప్పులు తీర్చే దారి లేక అంకారపు మల్లేశం ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు వెల్లడించారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరోవైపు సిరిసిల్ల పట్టణం పద్మా నగర్ కు చెందిన వార్పిన్ కార్మికుడు ఆడిచర్ల సాయి (25). అనే యువకుడు గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల వస్త్ర పరిశ్రమలో చోటు చేసుకున్న సంక్షోభం మూలంగా ఉపాధి కోల్పోయిన సాయి మనస్థాపంతో ఇంట్లో ఉడివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన స్థానికులు తెలిపారు. మృతునికి పక్షపాతంతో బాధపడుతున్న తండ్రి, బీడీలు తిడుతున్న తల్లి ఉన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పెద్దమ్మ తల్లి చల్లంగా చూడు తల్లి

**- మొక్కలు చెల్లించుకున్న మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం**

**సూర్య ముత్తారం**

పెద్దమ్మ తల్లి చల్లంగా చూడు తల్లి అంటూ మొక్కలు చెల్లించుకున్న మాజీ జడ్పిటిసి సదానందం. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి మారు కొలుపు ఉత్సవాలకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి చల్లంగా చూడు తల్లి అని పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పైన ఉండాలని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్, మైదంబండ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్, తదితర నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పెద్దమ్మ తల్లి భక్తులు పాల్గొన్నారు.



## రైతులకు సేంద్రియ వ్యవసాయ సాగుపై ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రదర్శన

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 7వ రోజులో భాగంగా రైతులకు వ్యవసాయ ప్రదర్శన, వ్యాలడిక్టరీ సెర్మని లను జరిపించారు. విద్యార్థులు బహుళ అంతస్తుల పంట, పాలీహౌస్, సేంద్రియ వ్యవసాయ మోడల్ , హైడ్రోపోనిక్స్,తదితర ప్రదర్శితాలను తయారు చేసి ప్రదర్శించారు. వాటి యొక్క ఉపయోగాలు రైతులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డా. తిరుపతి,డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ డి.భాస్కర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎం.సురేష్ రెడ్డి తిలకిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పంచాయతి కార్యదర్శి బి.రంజిత్, ఏ ఈ ఓ శిరీష, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఎం. టి అరుణ్ బాబు,కె.భవ్య శ్రీ, విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.



సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 26 ఏప్రిల్ 2024



# బీజేపి పాలనలో ప్రజలపై భారాలు - కార్పొరేట్లకు వరాలు

## -బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించాలి -బండి సంజయ్ కి ఓటు అడిగే అర్హత లేదు

## - సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పదేళ్ళ దేశాన్ని పాలించిన బీజేపీ దేశానికి 10 పైసల మేలు కూడా చేయలేదని దేశ ప్రజలపై పెను భారాలు మోపి బడా కార్పొరేట్లకు వరాలు ఇచ్చిందని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు విమర్శించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టిన మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్లలోని బి వై నగర్ సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజి విమల అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 2014 అధికారంలోకి వచ్చే ముందు నరేంద్ర మోడీ స్విట్జర్లాండ్ లో ఉన్న నల్ల ధనాన్ని 100రోజుల్లో తెచ్చి దేశప్రజల ఖాతాల్లో 15 లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని చెప్పి పదేండ్లు అయినా పది పైసలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు.నోట్ల రద్దు,జిఎస్టి వంటి పెను భారాలతో పేద మధ్యతరగతి ప్రజలను నడ్డి విరిచారని, అంబానీ ఆదాని వంటి కార్పోరేట్ శక్తుల ఆదాయం పెంచే విధంగా




లక్షల కోట్ల రాయితీలు ఇచ్చారన్నారు. పేదలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు ఇది బిజెపి నీతి అని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, నేటికీ పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వలేదని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. దళితులు గిరిజనులు బలహీన వర్గాలపై బిజెపి పాలనలో దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బీసీ ప్రధాని నని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టారన్న ఆయన ఎలక్టోరల్ బాండ్స్ అవినీతి 12వేల కోట్ల రూపాయలకు చేరితే అందులో బీజేపీ 6785కోట్ల అవినీతి కి పాల్పడిందని చెప్పారు. బీజేపీ ని మించిన అవినీతి పార్టీ మరొకటి లేదని, బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడాలని స్కైలాబ్ బాబు ప్రజలకు పిలుపు నిచ్చారు.ఐదేళ్లుగా కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న బండి సంజయ్ సిరిసిల్ల ప్రాంతానికి ఏ ఒక్క చిన్న పని చేయలేదని,ఓటు అడిగే నైతికహక్కు బండికి లేదన్నారు. ఐదేళ్లలో ఐదు సార్లు కూడా ఆయన సిరిసిల్ల మొహం చూడలేదని విమర్శించారు. భువనగిరిలో సీపీఎం పోటీలో ఉందని మిగిలిన 16స్థానాల్లో లౌకిక శక్తిగా ఉన్న కాంగ్రెస్ ను బలపరుస్తామని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ మే ఒకటిన అంతర్జాతీయ కార్మిక దినం మేడేను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో అధికారులు మేడే వేడుకలను అడ్డుకోవద్దన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ,ఎరవెళ్ల నాగరాజు, ముక్తికాంత అశోక్, సూరం పద్మ ,శ్రీరాం సదానంద్, ప్రజాసంఘాల నాయకులు అన్నల్ దాస్ గణేష్, నక్క దేవదాస్ పోచమల్లు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**సూర్య బోయినపల్లి**

ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బోయినపల్లి మండలం కొదురుపాక, విలాసాగర్ లోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్ పుష్పలత, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యార్థులకు అదనపు కలెక్టర్ అభినందన

### -ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన కేజీబీవీ విద్యార్థులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అభినందించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో అభినందించి, ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కెజిబివి సిరిసిల్ల విద్యార్థిని జి గంగాభవాని, కెజిబివి మల్లెపల్లి విద్యార్థిని ఎం. ప్రసన్న, కేజిబివి తంగళ్లపల్లి విద్యార్థిని జి. వైష్ణవి , పి. హాసిని లను అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ప్రతిభ చూపిన కేజిబివి సిరిసిల్ల విద్యార్థిని కె. వైష్ణవి , కేజిబివి మల్లెపల్లి విద్యార్థిని జి. హస్విత కెజిబివి రుద్రంగి విద్యార్థిని డి హారిక, కే.జి.బి.వి. తంగళ్లపల్లి విద్యార్థిని వై. అశ్విని , సి ఎచ్. రేష్మ లను పూలబొకేలతో అభినందించారు . ఈ ఈ కార్యక్రమంలో డీఈవో రమేశ్ కుమార్, సెక్టోరల్ అధికారి పద్మజ, కేజీబీవి పాఠశాలల స్పెషల్ ఆఫీసర్స్, టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే నేతన్నల ఆత్మహత్యలు

### - బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ రాణి రుద్రమ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతోనే సిరిసిల్ల జిల్లాలో నేత కార్మికుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి రాణి రుద్రమ రెడ్డి ఆరోపించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు నేత కార్మికులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో వారి కుటుంబాలను రాణి రుద్రమ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. ఇటీవల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుక పోవడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 220 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, పవర్ సబ్సిడీని పునరుద్దరించాలని, నేత కార్మికులకు రావలసిన యార్న్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సిరిసిల్లలో పర్యటించి నేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆమె అన్నారు. నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కార్మికుల సమస్యల కోసం తాము ముందుండి పోరాడుతామని ఆమె కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్,బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ తో పాటు బిజెపి నాయకులు ఆమె వెంట ఉన్నారు.





# పార్లమెంటు ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు బిగ్ షాక్..

### - కారు దిగి హస్తం గూటికి చేరిన బోయినపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..

**సూర్య బోయినపల్లి**

గంగాధర మండలం మధురనగర్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.పార్లమెంట్ ఎన్నికల ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బోయినపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎంపీపీ పర్లపల్లి వేణు గోపాల్, మాజీ డిసి ఎమ్మెస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, బోయినిపల్లి ఎంపిటిసి సంఘ బుచ్చమ్మ లక్ష్మీరాజం, అనంతపల్లి ఎంపిటిసి కంకణాల వనజ పురుషోత్తం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, రంగి రేణుక తిరుపతి, కన్నం మధు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇడుగు అంజయ్య, గుడి శ్రీనివాస్ రెడ్డి, బొంగాని లక్ష్మి మల్లేశం, కదుల అరుణ గంగారెడ్డి , గంగ్రెడి శ్రీనివాస్,కొత్తకొండ తిరుపతి, కొప్పుల స్వామి,మాజీ ఎంపిటిసి పిట్టల వనిత రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఎలకుర్తి భాగ్యలత శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రామంచ శ్రీనివాస్, ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు విలువ లేదని, పార్టీ కోసం పనిచేసిన వారిని నిర్లక్ష్యం చేసి, ప్యారాషూట్ నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్టు వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, బోయినిపల్లి సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట్ రామారావు, సతీష్ గౌడ్, ఎండి బాబు, సువిన్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు ఉపేందర్, కొంకటి శిరీష మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం.

**సూర్య ఇల్లంతకుంట.**

మండలంలోని అనంతగిరి గొట్టిపర్తి పర్శరాములు సోదరుడు గొట్టిపర్తి ప్రసాద్ - శ్రావిక,సిరికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు పున్నం మహేశ్ - శ్రావ్య ల వివాహ విందు కు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు,గాలిపల్లి, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్లు అన్నాడి అనంతరెడ్డి, రొండ్ల తిరుపతి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, అనంతగిరి పోచమ్మతల్లీ ఆలయ చైర్మన్ బాలగౌడ్, కమిటీ సభ్యులు పోచమల్లు,మాజీ ఉప సర్పంచ్ కిషన్,నాయకులు వడియాల సత్తి రెడ్డి,రాజారాం,నీలం మైపాల్, మీడియా సెల్ ఇంచార్జి మీసరగడ్డ అనీల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## కమ్ము కొస్తున్న కారు మబ్బులు..

# ఆందోళనలో అన్నదాతలు



**- గ్రామాల్లో ఇంకా ప్రారంభం కానీ వరి ధాన్యం కొనుగోలు**

**- కేంద్రాల్లో దాన్యం పోసి రైతన్నల ఎదురుచూపు**

**సూర్య,రాయికల్**

ఆరుగాలం కష్టించి పండించి,చేతికొచ్చిన పంట కేంద్రాల్లో పోసి,కొనుగోలు కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.ఓ పక్క ప్రకృతి అకాల వర్షాల రూపంలో ఆకాశంలో కారు మబ్బులు కమ్ముకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలయ్యింది.గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించిన అధికారులు ఇంకా కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండగా ఆయా గ్రామాల్లో సింగిల్ విండో ప్రాథమిక వ్యవసాయ కేంద్రం,ఐకెపి,మార్క్ ఫెడ్ (డి సిసిబి) ద్వారా గ్రామాల్లో హడావుడిగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అట్టి కేంద్రాలను ప్రారంభించి రోజులు గడుస్తున్న,నేటికీ ధాన్యాన్ని కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా రైతులు అధిక మొత్తంలో వరి పంటను సాగు చేయడం,అలాగే ఎండలు తీవ్రంగా ఉండడంతో వరి పంట కోతకొచ్చి చాలామంది రైతులు పంటలను కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోశారు.ఎండలు ఎక్కువగా కొట్టడంతో దాన్యంలో తేమ శాతం తగ్గిపోయి,ధాన్యం బరువు తగ్గుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కేంద్రాల్లో దాన్యం కుప్పలు పోసి 15 రోజులకు పైగా గడుస్తున్న అధికారులు కొనుగోలు చేపట్టకపోవడం,హమాలీలు,గన్ని బ్యాగులు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజుల నుండి ఆకాశంలో మేఘాలు కమ్ముకు రావడం,చాలా ప్రాంతాల్లో వడగాలులతో కూడిన వర్షాలు పడి ధాన్యం తడిసిపోవడంతో,రైతులు తమ ధాన్యం కూడా వర్షానికి తడిసిపోత దేమోనని ఆందోళన చెందుతున్నారు. రాయికల్ మండలంలో రాయికల్, ఇటిక్యాల, భూపతిపూర్, ఉప్పుమ డుగు,అల్లిపూర్ ఐదు ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు ఉండగా వాటి అనుబంధ గ్రామాల్లో దాదాపు 16 కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు.అలాగే ఐకెపి ఆధ్వర్యంలో 7 కేంద్రాలకు గాను మూడు గ్రామాల్లో నీ తాట్లవాయి,కట్కాపూర్, అల్యానాయక్ తండ గ్రామాల్లో నీ కేంద్రాల్లో మాత్రమే వరిధాన్యాన్ని కొనుగోలు ప్రారంభించారు. మరికొన్ని గ్రామా ల్లో ఇంకా ప్రారంభం కాలేదు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కానీ నేటికీ ధాన్యాన్ని కొనుగోలు చేపట్టకపోవడంతో కేంద్రాల్లో దాన్యం కుప్పలుగా పేరుకుపోయాయి. అసలే ఎండలు,ఆపై కారు మబ్బులు కమ్ముకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొన్నది. ఓ పక్క ఎండల వల్ల ధాన్యం బరువు తగ్గిపోతుందని, మరోపక్క అకాల వర్షాల వల్ల ధాన్యం ఎక్కడ తడిసిపోతుందోనని రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతేకా కుండా ధాన్యంపై కప్పడానికి కనీసం తాటిపత్రలు, కవర్లు కూడా అధికారులు సమకూర్చరు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాయికల్ మండలంలోనీ గ్రామాల్లోనీ కేంద్రాల్లో వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా హమాలీలను,గన్ని సంచులను సమకూర్చాలని రైతులు కోరుతున్నారు.

IIT-JEE MAINS- 2024 ఫలితాలలో

# శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయదుంధుభి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గురువారం ప్రకటించబడిన మెయిన్స్ -2024 ఫలితాలలో జాతీయ స్థాయిలో మా శ్రీ చైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారు. పింగిలి వెన్నెల 27, రాపోలు శ్రీవాణి 601, మణిదివ్ రెడ్డి 952, ఓ. రిశ్విక 986, కె. రోహిత్ 1399, బి. హారిక 4359, ఇ. సూర్యకాంత్ 10832, మాధవి జ్యోతిర్మయ 11592, పి. హాసిని 14317, కె. శ్రీనిత్25121, యం. శ్రీవిద్య 25539, పి. వర్షిణి 33892 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినందుకు చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందనలు తెలిపారు. JEE-MAINS



పరీక్షకు హాజరు అయిన వారిలో 60% మంది విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందనీ అన్నారు.అనునిత్యం పర్యవేక్షణ, జే. ఈ. ఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఈరోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని చైర్మన్ రమేశ్ రెడ్డి అన్నారు. అదే విధంగా శ్రీ చైతన్య విద్యార్థులు ఐఐటి, మెయిన్స్లో సీట్లు సాధించ డంలో తమ సత్తా చాటారన్నారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో కూడా జాతీయ స్థాయిలో మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నాము. సంస్థ స్థాపించిన నాటినుండి ఐఐటి మరియు నీట్ పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు అనందం వ్యక్తపరుస్తున్నానని అన్నారు.మెయిన్స్-2024 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య



అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్పూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదే. ఈ - విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేయు చున్నానని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, మోహన్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం



**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పోలింగ్ రోజున స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లా డుతూ, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి కళ్లు, చెవుల వంటి వారని అన్నారు. పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంల తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావు గా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాల న్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన హింసాత్మక సంఘటనలు, బెదిరింపులకు పాల్పడడం, నిర్దిష్ట అభ్యర్థికి అనుకూలంగా అసాధారణంగా అధిక ఓటింగ్ జరగడం మొదలైన వాటి ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, సీపీఓ పి.బి.శ్రీనివాస చారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్ నామినేషన్

**- హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంద్ర నళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.



# కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావుకు బి ఫామ్ అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావుని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేయగా, ఈ మేరకు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి గురువారం రాజేందర్ రావుకి కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ ను అందజేయడం జరిగింది.

# కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలి

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య మంథని**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు రైస్ మిల్లులకు తరలిం చాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ నిర్వాహకు లకు సూచిం చారు. గురువారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగాపురి, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం తేమ కలిగిన వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అలాగే కేంద్రాల్లో కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల యొక్క ధాన్యం కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను త్వరిత గతిన ట్యాబ్ లో నమోదు చేయాలని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువ ఉన్నందున రైతులు, హమాలీలు వడదెబ్బకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం నిర్వాహకులు, రైతులు, లారీ డ్రైవర్లు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కేంద్రాల్లో ఎలాంటి గన్నీ కొరత లేకుండా తగు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీఎం శ్రీకాంత్, ఆర్డీఓ హనుమానాయక్, తహశీల్దార్ రాజయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సతీష్, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం.....

## - సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు
## - అధిక మెజార్టీతో గెలిపించాలి..
## - పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస



**సూర్య-పెద్దపల్లి రూరల్**

దేశాభివృద్ధి కోసం బిజెపికి పట్టం కట్టాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రజలను కోరారు. పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ నామినేషన్ సందర్భంగా గురువారం పెద్దపల్లి పట్టణం వ్యవసాయ మార్కెట్ నుండి జెండా కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే హరీష్ బాబు జెండా వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడీ 10ఏళ్ల కాలంలో అవినీతిరహిత పాలన అందించారని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయిలో భారత్ ను బలమైన శక్తిగా నిలిపిన ఘనత మోడీకే దక్కిందన్నారు. అవినీతి కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ లో ఒకే కుటుంబం ఆధిపత్యం చెలాయిస్తోందని, కాకా కుటుంబానికి ఓట్లతో ప్రజలు బుద్ది చెప్పాలని కోరారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థిని 2 లక్షల ఓట్ల మెజారిటితో గెలిపించి మోడీకి బహుమతివ్వాలని ప్రజలను అభ్యర్థించారు. మళ్ళీ ప్రధానిగా మోడీ ఉంటేనే దేశ భద్రతకు భరోసా ఉంటుందని, దేశ వ్యాప్తంగా 400 పైచిలుకు ఎంపీ సీట్లు ఎన్డీయే సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీమంతుని కుటుంభానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి బిజెపి అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, శ్రీదేవి, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పినింటి రాజు, శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, కావేటి రాజగోపాల్, పల్లె సదానందం, మేకల శ్రీనివాస్ యాదవ్, పర్శ సమ్మయ్య, పాల్గొన్నారు.

**ఇరు వర్గాల అనుచరుల కొట్లాట...**

బిజెపి అభ్యర్థి నామినేషన్ ర్యాలీ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దుగ్యాల ప్రదీప్ కుమార్ అనుచరాలు కొట్లాడుకున్నారు. ఇరు వర్గాలు బాహాబాహీకి దిగారు. నాయకుల అనుచరగణం తనుకున్నారు. పెద్దపల్లిలో బిజెపి అభ్యర్థిని గెలిపించడం దేవుడెరుగు కాని ఇద్దరు నాయకుల ఆధిపత్య పోరులో ఎంపీ అభ్యర్థి నలిగిపోతున్నారని బిజెపి శ్రేణులు చర్చించుకుంటున్నారు.



## ధాన్యం కొనుగోలులో జాప్యం చేయకూడదు

**- రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలి**

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని మచ్చుపేటలో ఐకేపి, లక్కారంలోని పిఎసిఎస్ి వ కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరపై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ యాసంగి సీజన్ కు సంబంధించి నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జెసి వెంట ముత్తారం ఎమ్మార్వో సుమన్, ఆర్ ఐ శ్రీధర్, పిఎసిఎస్ సీఈవో దాసరి ప్రసాద్, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని మచ్చుపేట ప్రధాన రహదారి పై ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వచ్చి పోయే వాహనాలను తనిఖీలు చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి, అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ సంతోష్, హెూంగార్డు గోపాల్ పాల్గొన్నారు.



## కృష్ణవేణీ వికాస్ టాపర్ల ను అభినందించిన ఏసిపి

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల టాపర్లను గురువారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తన కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏసిపి రమేష్ మాట్లాడుతూ టాప్ స్కోర్ లైఫ్ సక్సెస్ కు బెస్ట్ స్టెప్స్ అని, భవిష్యత్తులో కూడా ఇంకా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చదువు ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందని, సమాజ సేవ చేసే అవకాశం కూడా లభిస్తుందని తెలిపారు. చదువు నేర్పించే గురువుల మాట వింటూ అందమైన జీవితాన్ని, భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. రాష్ట్రస్థాయిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్, ప్రిన్సిపాల్ వెంకన్న, తిరుపతిరెడ్డి, లెక్చరర్లను విద్యార్థులతో పాటు ఏసిపి అభినందించారు.

## ప్రజలు ఆసుపత్రిలోని సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ**

**- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ లను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లోని డయాలసిస్, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూం విభాగాలను పరిశీలించారు. ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను చూసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యంని పరిశీలించారు. వేసవి కాలం నేపథ్యంలో పలు సూచనలు చేశారు. ఆసుపత్రి లో అందించిన సేవలకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన్ని వైద్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ కృష్ణ ప్రసాద్, వైద్యులు నారాయణ రెడ్డి, సోమ శేఖర్, పి. శ్రీకాంత్ రెడ్డి, సురేష్, పాలడుగుల అర్చన, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-ఆర్జీ-3 %డ% ఏపిఏ నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 & ఏ.పి.ఏ జిఎం నరేంద్ర సుధాకర్ రవు అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా ఆర్.జీ-3 & ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు (వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసుకోగలరని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ నెల 28వ తేది లోపు తమ పేర్ల ను ఆర్.జీ-3 ఏరియా జీ.ఎం కార్యాలయ లోని పర్సనల్ విభాగం నందు నమోదు చేయించుకోవాలని అన్నారు.

## జిఎం కార్యాలయం ముందు చెక్ పోస్ట్ నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 అండ్ ఏపీఏ జిఎం కార్యాలయం ముందు చెక్ పోస్ట్ నిర్మాణం పూర్తి అయింది. గత ఆరు నెలల క్రితం జిఎం కార్యాలయంలోకి కొందరు చొరబడి గొడవ చేశారు. ఇప్పటివరకు గేటు లోపల చెక్ పోస్ట్ ఉండగా ప్రస్తుతం నూతన చెక్ పోస్ట్ ను గేటు బయట నిర్మాణం చేశారు. ధర్నాలు జరిగినప్పుడు లోపలికి చేర్చుకొని రావడం, దీంతో ఇబ్బందులు ఏర్పడడంతో జిఎం నరేంద్ర సుధాకర్ రావు ప్రత్యేక దృష్టితో గేటుకు ముందు భాగంలో చెక్ పోస్ట్ నిర్మాణం చేయాలని సూచించారు. త్వరలో ఈ చెక్ పోస్ట్ ను ప్రారంభించనున్నారు.

## పేదింటి బిడ్డకు.. ఆలిండియా ర్యాంక్..

**సూర్య చిగురుమమిడి**



గురువారం వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామ రైతు పింగిలి సుజాత సంపత్ రెడ్డి దంపతుల కూతురు వెన్నెల రెడ్డి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 27వ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించింది. కరీంనగర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వెన్నెల ఆల్ ఇండియా ర్యాంకు సంపాదించిన సందర్భంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో సంపత్ రెడ్డి సుజాత దంపతుల కుమారుడు పింగిలి ప్రకాష్ రెడ్డి ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఎంపిక ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నాడు. గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

## విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేషన్ డే లు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే లను పిల్లల కేరింతల మధ్య నిర్వహించారు. పట్టణంలోని న్యూ శాతవాహన, న్యూ కాకతీయ, ఆదర్శ, విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ తదితర పాఠశాలలో ప్రాథమిక తరగతికి చెందిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, రాజ్ కుమార్, కోటేశ్వర్ యాదవ్, తిరుపతి యాదవ్, గోపాల్ వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ..

**- బంగారం, వెండి, నగదు అపహరణ**

**మెట్పల్లి**



మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..వెల్లుల్ల గ్రామానికి చెందిన బాధితురాలు పోచంపల్లి లక్ష్మి బంధువుల ఇంటికి పండుగ నిమిత్తం ఊరు వెళ్లగా గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయని గ్రామ పెద్దలకు తెలపడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఐదు తులాల బంగారం పదిహేను తులాల వెండి,42 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో వివరాలు సేకరించారు.

# అపర అయోధ్యలో అట్టహాసంగా చంద్ర రథోత్సవం

### - పెద్ద రథాన్ని చూడడానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రి - అపర అయోధ్య గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 15 నుండి 27 వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం చంద్ర రథోత్సవాన్ని దేవాదాయ



శాఖ, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో, వేలాది మంది భక్తుల నడుమ భాజా భజంత్రీలు, మేళ తాళాలు, పండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. చంద్ర రథోత్సవంలో భాగంగా స్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద రథాన్ని చూడడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. చంద్ర రథంపై కొలువైన స్వామివారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. పెద్దరతాన్ని చూడడానికి వచ్చే భక్తులకు



ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజ్ కుమార్ లు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.



## ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరారు. గురువారం కోరుట్ల పట్టణంలోప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని మున్సిపల్ శాఖ,వైద్య ఆరోగ్యశాఖ శాఖ ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన సదస్సు , ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ అధికారులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొనడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి లోపల ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూసుకోవా లని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని. అంతేకాకుండా ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించి ఇంటి లోపల గల కూలర్లు ఇతర పాత ఇనుప వస్తువులు , ప్లాస్టిక్ వస్తువులలో ఎక్కడైనా నీరు నిలిచి ఉన్నట్లయితే దానిని తొలగించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. డబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నివారించాడనికి ప్రతి ఒక్కరు సహకరించి దోమలు పెరగకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ అన్నారు . ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, ఐలాపూర్. డాక్టర్ సమీనా తబస్సుమ్, మెడికల్ ఆఫీసర్ అల్లమయగుట్ట డాక్టర్ అనిల్ ,హెల్త్ సూపర్వైజర్ జక్కా ని ధనుంజయ్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,హరి, మాజిద్,మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు లు, ఆశ వర్కర్లు , మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతోనష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గం లో ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసినఅకాల వర్షంతో నష్టపోయిన రైతుల వడ్లు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను అన్ని విధముగా ఆదుకోవాలని కోరినారు. రైతు లేని రాజ్యం లేదన్న నినాదాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని, భారీ ఈదురు గాలులు వర్షాల కారణంగా మామిడి ,నువ్వు, వరి కూరగాయలు ,తదితర పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న పంటలు చేతికొచ్చే దశలో దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ,ఈ జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచన వేసి తగు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరినారు .రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ఎలాంటి తరువు లేకుండా మిల్లర్లకు ఇవ్వాలని రైతుల తరపున ఆయన ప్రభుత్వా నీకి విజ్ఞప్తి చేసినారు. అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలనిఆయన కోరినారు.



## అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...

### - తాసిల్దార్ అనుపమ రావు

**సూర్య శంకరపట్నం**

అక్రమంగా జెసిబి లతో మట్టి తరలిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జెసిబి యజమానులను శంకరపట్నం మండల తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు హెచ్చరించారు. గురువారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీడీవో శ్రీవాణి తో కలిసి గ్రామములో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు మాట్లాడారు. కొత్తగట్టు గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ భూముల నుండి గుట్టల నుండి జెసిబి యజమానులు మట్టి లారీలలో తరలించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని కొంతమంది. గ్రామస్తులు ఫిర్యాదులు చేయగా అట్టి ఫిర్యాదుల మేరకు, గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చెయ్యగా క్షేత్రస్థాయి విచారణలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి గ్రామములోని జెసిబి యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించినట్లు విచారణలో వెల్లడైందని, పేర్కొన్నారు జెసిబి యజమానులు సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి రావలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా జెసిబి యజమానులు అక్రమంగా మట్టి తరలిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని జెసిబిని సీట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విచారణలో ఎంపీడీవో శ్రీవాణి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న, జెసిబి యజమానులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఓటు వేయడం మనందరి బాధ్యత

**సూర్య జగిత్యాల**



ఓటు వేయడం మనందరి బాధ్యత అని, అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో గురువారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ అధికారులు ఎస్ సి కార్పొరేషన్ ఈ.డి.కె.లక్ష్మీనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.అశోక్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ అధికారి డా.రవికుమార్, మెప్మా ఏఓ డి.శ్రీనివాస్ గౌడ్, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, లెక్చరర్ రాజేశ్వర్ తో పాటు కళాశాల కరస్పాండెంట్ నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను వినియోగించుకోవచ్చని అన్నారు.దేశ భవిష్యత్తుకు పునాదిలాంటి విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యత ను ప్రజలకు, ఇరుగుపొరుగువారికి అవగాహన కల్పించాలని కోరారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు వాటర్ కూలర్ బహుకరణ

**సూర్య ధర్మపురి:**

భారతీయ జీవిత భీమా సంస్థ(ఎల్ఐసి) కరీంనగర్ డివిజన్ వారి సౌజన్యంతో సుమారు 50 వేల విలువ గల వాటర్ కూలర్ ను గురువారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంనకు బహుకరించారు. భక్తుల సౌకర్యార్థం చల్లని మంచినీరు అందించుటకు గాను ఈ వాటర్ కూలర్ దేవస్థానమునకు బహుకరించినట్టు వారు తెలిపారు. వీరికి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి ప్రసాదం, చిత్రపటం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన వేదపండితులు ముత్యాల శర్మ , సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీని వాస్, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంభి నరసింహ మూర్తి, సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్వీ ప్రసాద్ రావు, మార్కెటింగ్ మేనేజర్ శ్రీని వాస్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ ప్రేంసాగర్ రెడ్డి, ఎల్ఐసి సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.



## ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు

**సూర్య ఎండపల్లి**

అంబారిపేట గ్రామ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ పి. లవ కుమార్ ఆధ్వ ర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా. గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ కాటు వల్ల వచ్చేటువంటి జ్వరాలు వాటి నివారణ చర్యలు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు అందరికీ వివరిం చాము అని వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్ , ఈ కార్యక్రమంలో తెలియ జేశారు. సూపర్వైజర్ రమణ వల్లి ఎం ఎల్ హెచ్ పి గణేష్ ఏఎన్ఎం లావణ్య ,బుచ్చమ్మ , చంద్రకళ ,విజయలక్ష్మి , సునీత ,వినోద హెల్త్ అసిస్టెంట్ శ్రీను ,ఆశా కార్యకర్తలు హాస్పటల్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు అమూల్యమైనది

### - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. అశోక్

**సూర్య జగిత్యాల**




18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరిగెల అశోక్ కోరారు. జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన నిమిత్తమై స్వీప్ కార్యక్రమం లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో రంగోలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచే వివిధ రకాల రంగవల్లులను విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కె లక్ష్మీనారాయణ,శ్రీనివాస గౌడ్ మెప్మ ఏ.వో., జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ కె రవికుమార్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. అశోక్, డాక్టర్ డి. ప్రకాష్ కళాశాల అధ్యాపకులు ఏ లక్ష్మణ్ ,ఎన్ సందీప్, కే వేణు, కే సత్తయ్య, కే శ్రీనివాస్, పి తిరుమల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

### - 32 నామినేషన్లు దాఖలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నామినేషన్ల ప్రక్రియ గడువు గురువారం మూడు గంటలకు ముగిసింది. ఈరోజు 16 మంది అభ్యర్థులు 32 నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి గురువారం వరకు 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారు. గురువారం 16 మంది నామినేషన్లను వేశారు. శుక్రవారం నామినేషన్లను పరిశీలించనున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి - ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి**
**- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా**
**పార్లమెంటు - నియోజకవర్గ పరిధిలోని కలెక్టర్లు, సీపీ, ఎస్పీల హాజరు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. ఈ మేరకు అధికారులంతా సమన్వయంతో పారదర్శకంగా పనిచేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పార్లమెంట్ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, పలువురు అధికారులతో ఎన్నికల పరిశీలకులు సమావేశం అయ్యారు. ఈ మేరకు కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వివరాలను ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సోషల్ మీడియా పోస్టు పై ప్రత్యేక ద్రుష్టి సరించాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం పోలీస్ శాఖ పరిశీలకులు మనీష్ చౌదరి మాట్లాడుతూ శాంతియుతంగా ఎన్నికలు పూర్తయ్యేలా పోలీస్ అధికారులు బాధ్యతతో పని చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ ఏ కంప్లైంట్ వచ్చినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు ఏ సమయంలోనైనా వచ్చే ఫిర్యాదులపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, నగదు తరలింపు తోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థుల వ్యయం పై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎక్కడ నిబంధన ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులంతా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా జిల్లా యంత్రాంగం తరపున పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, 42 మండలాలు ఉన్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఇందులో అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ వసతి, క్యూలైన్లు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 8552 ఈవీఎంలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే ఏర్పాటు చేసేందుకు అదనంగా ఈవీఎంలను సిద్ధంగా ఉంచుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా ప్రత్యేక



చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలకు పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేర్కొన్నారు. ఎన్నికల పరిశీలకులకు పోలీస్ శాఖ తరపున తీసుకుంటున్న చర్యలను సిపి వివరించారు. ఎన్నికల నేపథ్యంలో ఎప్పటికప్పుడు నగదు సామాగ్రి తరలించకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా తమ శాఖ తరపున ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నిక్తా పట్నాయక్, సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్ డి ఓ కే మహేశ్వర్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ కీమా నాయక్, హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, కాజీపేట హుస్నాబాద్ ఏసీపీలు తిరుమల్, సతీష్, ఆర్డీవోలు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం సీపీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్ సాధారణ పరిశీలకుడు రవీష్ గుప్తా IAS పోలీసు పరిశీలకుడు మనీష్ చౌదరి IPS (IGP), వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా, IDAS లను, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసారు. అనంతరం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, ఎక్సపెన్డిచర్ అబ్జర్వర్ ల రివ్యూ సమావేశం లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ముందు రోజు ఎన్నికల రోజు, తరువాత, కౌంటింగ్ రోజు, స్ట్రాంగ్ రూమ్ కేంద్రం వద్ద బందోబస్తు, కౌంటింగ్ సెంటర్స్ భద్రత ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అబ్జర్వర్ లకు వివరించడం జరిగింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఫ్రీ అండ్ ఫెయిర్ పద్ధతి లో ప్రజలు తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వినియోగించుకొనే విధంగా, ఎలాంటి అవాంఛానియ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, డబ్బు, మద్యం, గంజాయి, ప్రలోబాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు అక్రమ రవాణా చేయకుండా ముందస్తు చర్యలలో భాగంగా చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్న టువంటి డబ్బు, మద్యం, ఇతర నగదు మరియు ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్, రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ చేయడం జరిగిందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో కూబింగ్ ఆపరేషన్ లు, ఏరియా డామినేషన్, ప్రాణహిత సరిహద్దు ప్రాంతం, ఫెర్రి పాయింట్స్ ప్రాంతాలలో డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహణ, సరిహద్దు రాష్ట్ర, జిల్లాల పోలీస్ అధికారుకులతో సమన్వయ సమావేశం ల నిర్వహణ, గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ, %ూ్రా%, కల్వర్ట్ చెకింగ్స్, ఆకస్మిక వాహన తనిఖీ లు, కళా బృందం వారిచే ప్రజలకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించడం, పోలీసు ఎప్పుడు మీ బతుకు కోసమే ఉందని భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని వారికి వివరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో కేంద్ర సాయుధబలగాలు, జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అబ్జార్వర్స్ లను తెలియజేశారు.

# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యండి

**-రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**

దేశంలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ఇందుకు గాను పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ, యైటింక్లయిన్ కాలనీ, బసంత్ నగర్ ఏరియాలలో వేరువేరుగా జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆయన చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఈ దేశంలోని కార్మికుల, ప్రజల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మాత్రమే పరిష్కరించగలదని, ఇందుకుగాను రాహుల్ గాంధీ ప్రధాని కావాలని అన్నారు. బిజెపి పాలనలో వెనుకబడిన తరగతులు, దళితులు, మైనారిటీలు, మహిళలు, ముఖ్యంగా రైతులు, కార్మికులకు అన్యాయం జరిగిందని, రాహుల్ గాంధీ లాంటి గొప్ప నాయకుడు ప్రధాని అయితే అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు. రాజ్యాంగాన్ని, సామరస్యాన్ని, సార్వభౌమత్వాన్ని పరిరక్షించడానికి దేశం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, ప్రకటించిన ఐదు న్యాయాలల్లో ముఖ్యమైన కార్మిక న్యాయాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల కోసం జీవో నెంబర్.22 అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఏ విధంగానైతే భారీ మెజారిటీతో గెలిపించారో ఇప్పుడు కూడా దివంగత నేత కాకా వెంకటస్వామి మనవడు, వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని రాజ్ ఠాకూర్ కార్మికులను, ప్రజలను కోరారు.





చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నిరంతరం రామగుండం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించుకొని తీరుతారనే విశ్వాసం తనకు ఉందని అన్నారు. నిరంతరం కార్య సాధన కోసమే కృషి చేస్తున్న రాజ్ ఠాకూర్ లాంటి ప్రజా నాయకుడు వంశీకృష్ణను బలపరచడం అంటే వంశీకృష్ణ విజయం దాదాపు ఖరారు అయినట్లేనని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తన తనయుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాలకు చెందిన ముఖ్య నాయకులు, పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు వేసి గెలిపిస్తే అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి చేస్తాం.

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంత్రి పొన్నం ప్రభాకర్.**
**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**
**- ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు.**

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ బరిలో నిలుస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఇద్దరు చేసిందేమి లేదని వారిని విమర్శించారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగుతున్న వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తదనంతరం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నుస్తులాపూర్ గ్రామానికి వెలిచాల జగపతి రావు ఎంతో సుపరిచితుడనీ, అతడి కొడుకు రాజేందర్ రావు అని చెప్పుకొచ్చారు. ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీ తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తున్నామనీ, త్వరలోనే ఆరు గ్యారంటీలను పక్కాగా నెరవేరుస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాల్వ పాపిరెడ్డి, మండల మహిళా అధ్యక్షు రాలు చింతి రెడ్డి పద్మ, సీనియర్ నాయకులు బండారి తిరుపతి, కోరెం రాజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, ఇస్సాముద్దీన్, గాజుల మహేష్, ఆడితం కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

